

రెండు లారీలు ఢీ..

ముగ్గురి సజీవ దహనం

5లో.

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -107 శనివారం 5 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# తెలంగాణకు మోదీ ఏం చేశారు?





## సామాజిక సమరభేరిలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే

**ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ**

**ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు**

**మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా**

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి**

**దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ**

హైదరాబాద్**జూలై4 (జర్నలిస్ట్ వార్త):**
ప్రధాని నరేంద్రమోడీ చెప్పేవన్నీ అబద్ధాలేనని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఆయన చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతనే ఉండదని తీవ్రంగా విమర్శించారు. ఉగ్రవాదంపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ప్రధాని ఎందుకు రాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. 42 దేశాల్లో పర్యటించిన ఆయనకు స్వదేశంలోని మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించే తీరిక, ధైర్యం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను రోడ్ల పాలు చేసి విదేశీ నాయకులను కౌగిలించుకు ఒటున్న మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఢిల్లీ వదిలి పారిపోయే రోజు వస్తుందని హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన సామాజిక సమరభేరి సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.



## హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

**లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే**

హైదరాబాద్,**జూలై4 (జర్నలిస్ట్ వార్త)::** నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

## ఆత్మాభిమానం మన ఆయుధం

**బ్రిటిష్ వారిని ఈ ఆయుధంతో గడగడలాండించిన అల్లూరి**

**ఆయన జీవితం భావి తరలాకు స్ఫూర్తి కావాలి**

**అల్లూరి జయంతి సభలో రక్షన మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

హైదరాబాం**జూలై4 (జర్నలిస్ట్ వార్త):**
చాలా మంది యోధులు చిన్న వయసులోనే స్వాతంత్య్రం కోసం ప్రాణాలు వదిలారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి వాళ్ళు ఎంతోమంది తమ ప్రాణాలు వదిలారు.. భారత స్వాభిమానం, తెలుగు రాష్ట్రాల్లోగుర్తుగా నిలిచిపోయారు.. అల్లూరి కేవలం పోరాట యోధుడే కాదు ప్రజలు కోసం అన్ని కోల్పోయిన నాయకుడు గుర్తుకు వస్తాడని అన్నారు



## కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రెస్‌మీట్ పెడతా

**పార్టీ నాయకులతో కేసీఆర్**

**రైతు సమస్యలు, బనకచర్లపై వివరిస్తా**

**ఒకట్రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి బయటకొస్తా..**

**ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించిన యశోద ఆస్పత్రి వర్గాలు**



## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

**ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో తో సత్కారం**



2లో

# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

## రెవెన్యూ సమీక్షలో సిఎం చంద్రబాబు

**ప్రతి పేదవాడికి నివాస స్థలం**

**రెండేళ్లలో స్థలం..మూడేళ్లలో ఇల్లు**

**జర్నలిస్టులకు స్థలాలపై మంత్రివర్గ కమిటీ**

**టెక్నాలజీ ద్వారా రెవెన్యూ శాఖలో మార్పులు**

**వివరాలు వెల్లడించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**

అమరావతి,**జూలై4 (జర్నలిస్ట్ వార్త):**
వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.
హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ప్రతీ పేదవాడికి నివాస యోగ్యం అయిన ఇళ్లు ఉండాలని నిర్ణయించామని.. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఇంటి స్థలం.. మూడు సంవత్సరాల్లో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూకు సంబంధించి పది అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.మిగతాది 2లో...





## ప్రకాశం జిల్లాలో 1290 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్

**శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

- జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం
- గత ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించుకోలేదు
- మంచినీటి సమస్య తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ
- వైకాపా బెదిరింపులకు భయపడేది లేదు
- వారు మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

ఒంగోలు,**జూలై4 (జర్నలిస్ట్ వార్త):**
గత జగన్ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. దీంతో గ్రామాలకు శుద్ధజలాలన్ని అందించే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. మిగతాది 2లో...



# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం ఏడాది కాలంగా రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం సమీక్ష చేశారు. సమావేశం అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ.. పది లక్షల రూపాయలు వరకూ భూమి విలువ ఉంటే సక్సెన్ సర్టిఫికెట్ కోసం గ్రామ సచివాలయంలోనే 100 రూపాయలు ఫీజు చెల్లించి పొందవచ్చున్నారు. 10 లక్షలపైన విలువ ఉంటే వెయ్యి రూపాయలు ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. టెక్నాలజీ ద్వారా రెవెన్యూశాఖలో సమూల మార్పులకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రీ సర్వే చేయకుండానే ఫోటోల పిచ్చితో ఇష్టానుసారం చేశారని ఫైర్ అయ్యారు. 200-250 ఎకరాలకు మించకుండా బ్లాక్ సిష్టం పెట్టి చేశారన్నారు. రీసర్వేపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామన్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పాస్ బుక్ క్యూ ఆర్ కోడ్ అనేది భూమి జీపీఎస్ కూడా చూపుతుందని పేర్కొన్నారు. ఆగష్టు 15న పండగ వాతావరణంలో అందరికీ పాస్ పుస్తకాలు అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేటు భూములకు వేర్వేరు రంగులతో మ్యాప్‌లు సిద్ధం చేస్తున్నారని.. అధికారులు ప్రోటోకాల్‌పై ఉండిపోవడంతో అన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నారు. మంత్రులు ఎవరు వెళ్లినా ప్రోటోకాల్ రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో ఆయా డిపార్టమెంట్
అధికారులే చూస్తారన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన



హామిలన్నీ అమలు చేస్తున్నామన్నారు. శ్మశానాలకు స్థలాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. జర్నలిస్టు హౌసింగ్‌కు పేదల హౌసింగ్‌కు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని.. మంత్రి వర్గ ఉపసంఘంలో రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ శాఖామంత్రులు ఉంటారని మంత్రి అనగాని తెలిపారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో పది అంశాలు పరిగణలోకి తీసుకొని జీవోఎం అనేక మీటింగ్‌లు తీసుకున్నామని.. అక్టోబర్ 2 నాటికి ఈ అంశంపై కచ్చితమైన నిర్ణయం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాలుగు లక్షల 63 వేల గ్రీవెన్స్‌లు వస్తే దానిలో 3 లక్షల 90 వేలకు పైగా పరిష్కరించామన్నారు. అభ్యంతరం లేని భూములు విషయంలో జీవో 30 ద్వారా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రెవెన్యూ సదస్సులో తీసుకున్న అర్జీలకు చాలా వరకూ పరిష్కరించామని వెల్లడించారు. గత పాలకులు రెవెన్యూ వ్యవస్థను ఒక ఆర్థిక వనరుగా చూశారని విమర్శించారు. మద్యం తరహాలోనే ఇక్కడి నుంచి వారు, వారు అనునాయులు బాగుపడేలా చేసుకున్నారని మండిపడ్డారు.

నెల 9న జరగబోయే కేబినెట్ సమావేశంలో నాలా రద్దు విషయంలో చర్యలు తీసుకుంటామని.. లేని పక్షంలో ఆ తరువాత కేబినెట్‌లో అయినా తెస్తామన్నారు. సర్వే, రిజిష్ట్రేషన్, రెవెన్యూలో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ తీసుకువచ్చి తప్పుడు రిజిష్ట్రేషన్లు జరగకుండా చూస్తామని పేర్కొన్నారు. దీన్ని వచ్చే కేబినెట్‌లో తీసుకువచ్చి అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈరోజు డిపార్టమెంట్‌లో పోస్టుల గురించి మాట్లాడామన్నారు. అన్ని విషయాలపై చర్చించామన్నారు. సర్వేయర్లను రేషనలైజేషన్ చేస్తున్నారని... అయితే రీసర్వే జరిగే చోట సర్వేయర్లను మార్చేది లేదని తేల్చిచెప్పారు. మేము క్యూఆర్ కోడ్‌తో పాస్ పుస్తాకాలే కాదు ఆధార్‌తో కూడా కలుపుతున్నాం. తెలంగాణలో ధరణి పోర్టల్‌కు ఇక్కడ రెవెన్యూ పని తీరుకు చాలా తేడా ఉంది. మేము ఏం చేసినా పారదర్శకంగా చేస్తున్నాం. అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద జీవో నెంబర్ 84 ప్రకారం 50 శాతం ఫీజు కట్టారు. రెండేళ్లుగా రెగ్యూలరైజ్ చేసేందుకు ఎదురు చూస్తున్నారు. ఇలాంటి కేసులు విజయవాడ, గుంటూరు, తిరుపతి, విశాఖలలో 354 ఉన్నాయి. వాటిపై ఈ నెల 9న జరిగే జీవోఎంలో చర్చించి ముందుకు వెళతాం. పరిష్కారం చూపి న్యాయం చేసేస్తాం' అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

# ప్రకాశం జిల్లాలో 1290 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్



(మొదటి పేజీ తరువాయి)

అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులని పూర్తిగా నిర్లక్ష్యంగా గాలికి వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజంలను మాత్రమే నమ్ముకున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ. 1290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. కుత్తుకలు కోస్తాం అనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని అన్నారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజజీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాలో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి మేము వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చామని అన్నారు. ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.4 వేల కోట్లు కావాలి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఆపేస్తున్నామని కేంద్రం మాకు చెప్పింది. నీళ్లు ఇవ్వడం అన్నది రాష్ట్రానికి సంబంధించింది. కేంద్ర మంత్రి పాటిల్‌ను కలిసి అన్ని విషయాలు వివరించా. నీటి ఎద్దడి ప్రాంతాలకు రూ.84 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పాం. ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ మొదటి విడత రూ.1,290 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నాం. స్వాతంత్య్రం వచ్చాక తొలిసారిగా ప్రకాశం జిల్లాలో అతిపెద్ద తాగునీటి పథకమిదే. దాదాపు 10 లక్షలకు పైచిలుకు జనాభాకు తాగునీటిని అందించబోతున్నాం అని వివరించారు.

గత పాలకులు రూ.లక్షల కోట్లు అప్పులు పెడితే వాటన్నింటిని తట్టుకుని ఇవాళ ముందుకెళ్తున్నాం. వారి హయాంలో ఎలాంటి తాగునీటి పథకం చేపట్టలేదు. ఎన్నికల ముందు శిలాఫలకాలు వేసేందుకే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. సకాలంలో నిధులు వస్తే 18 నుంచి 20 నెలల్లో పూర్తి చేస్తాం. నేను ప్రత్యేకించి ఈ పథకాన్ని పర్యవేక్షిస్తా. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం భూములు దోచుకోవాలనుకుంటే అంతే సంగతి. వైకాపా హయాంలో ఎక్కడ ఖాళీ భూములు కనిపించినా వాటిని దోచేశారు. ఆక్రమణకు గురైన ఆలయాల భూములను తిరిగి వెనక్కి తీసుకునే పక్రియ ప్రారంభించాం. వాటికి రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని పవన్ కల్యాణ్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మోదీ ఏం చేశారు?

(మొదటి పేజీ తరువాయి)



ప్రతిపక్ష పార్టీలతో సహా యావత్ దేశం ఒక్కటిగా నిలబడిప్పటికీ ఆపరేషన్ సిందూర్‌ను మధ్యలో ఎందుకు ఆపారని ప్రశ్నించారు. పెహల్గాం ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదాన్ని అంతం చేస్తామంటూ పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించిన సర్కార్ వెనుకడుగు వేసిందన్నారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని మధ్యవర్తిత్వం ద్వారా తానే ఆపానని అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించుకుంటే ప్రధాని ఆ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదని తప్పుపట్టారు. ప్రధాని మోడీకి బీహార్ ఎన్నికల ప్రచారంపై ఉన్న ఆసక్తి దేశాన్ని కాపాడటంలో లేదని విమర్శించారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీది అనీ, ఆమెపై ఎన్ని వత్తిళ్లువచ్చినా లొంగకుండా బంగ్లాదేశ్‌కు స్వాతంత్య్రం అందించారని గుర్తుచేశారు. దేశభక్తి అంటే ఇందిరాగాంధీ చూపించిన తెగువేనన్నారు. దేశ స్వాతంత్య్రం కోసం, అనంతరం దేశ నిర్మాణం కోసం కాంగ్రెస్, గాంధీ కుటుంబం అనేక త్యాగాలు చేసిందని తెలిపారు.

నాడు, నేడు ఆర్ఎస్ఎస్, బీజేపీలు దేశం కోసం ఏం త్యాగాలు చేశాయని ప్రశ్నించారు. రాజ్యాంగంలో సోషలిజం, సెక్యులరిజం పదాలు లేకుండా చేస్తామనీ బీజేపీ బీరాలు పలుకుతున్నదనీ, వాటి జోలికొస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. మోడీ సర్కార్ విదేశీ విధానం శత్రువులను పెంచే విధంగా ఉందనీ, ఇప్పటికే చైనా, పాకిస్తాన్‌తో శత్రుత్వం ఉందన్నారు. ప్రస్తుతం నేపాల్ కూడా భారతదేశానికి దూరంగా జరుగుతున్నదని చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో హైదరాబాద్‌కు 50కి పైగా ప్రతిష్టాత్మక కేంద్ర సంస్థలను తీసుకొచ్చిందనీ, ఈ నగరానికి బీజేపీ ఏ చేసిందో స్పష్టం చేయాలని అన్నారు. మణిపూర్‌లో ప్రజలకు ధైర్యాన్ని కల్పించేందుకు రాహుల్‌గాంధీ ఆ రాష్ట్రంలో పర్యటించారని గుర్తు చేశారు. మోడీ ఎందుకు ఆ రాష్ట్రంలో కాలుపెట్టలేక పోతున్నారని ప్రశ్నించారు. భారత దేశ ప్రజాస్వా మ్యాన్ని కాపాడేందుకు అందరం ఒక్కటిగా ముందుకు కదులుదామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలదో యడం అసాధ్యమనీ, బీజేపీ బలపడుతుందే తప్ప కాంగ్రెస్‌కు అవకాశం లేదన్న పరిస్థితులను హస్తం కార్యకర్తలు తారుమారు చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ఆత్మ అని అన్నారు. అర్థబలం ఉండి, స్థిరంగా పాతుకుపోయినట్టు కనిపిం చిన గత బీఆర్ఎస్ సర్కార్‌ను, కేంద్రంలో అప్పటికే అధికారంలో ఉన్న బీజేపీని కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలి పించారనీ, ఈ విజయంలో కార్యకర్త ల కష్టం ఉందని చెప్పారు. రాష్ట్రంలో పేదలు, రైతు లు, యువత, మహి ళలు అన్ని వర్గాల కోసం అనేక సంక్షేమ, ఉద్యోగ, ఉపాధి కార్యక్రమాలు అమలు చేస్తు న్నామని వివరించారు.

కాంగ్రెస్ చెప్పిందే చేస్తుందనీ, దానిలో భాగంగానే గిగ్ వర్కర్ల కోసం చట్టం రూపొందించామని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం బాగా పని చేస్తున్నదని ప్రశంసించారు. రాష్ట్రంలో కులగణన చేయటం ద్వారా దేశంలో అనివార్యంగా కులగణన చేసే పరిస్థితిని కాంగ్రెస్ సృష్టించిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పోరాడుతుంద న్నారు. పార్టీకి మరింత బలాన్నిచ్చి, సామాజిక న్యాయ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. సభకు టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రెస్‌మీట్ పెడతా



హైదరాబాద్, **జూలై4 (జర్నలిస్ట్ వార్త):** : ఒకటి, రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవుతానని, రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రెస్‌మీట్ పెడతానని బీఆర్ఎస్ నేతలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం సమస్యలు, ఏపీలో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం జరిగితే రాష్ట్రానికి కలిగే నష్టం సహా అనేక అంశాలను మీడియా ముఖంగా ప్రజలకు వివరిస్తానని చెప్పినట్లు తెలిసింది. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం యశోద ఆస్పత్రిలో చేరిన కేసీఆర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, ఇతర ముఖ్యనేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రైతులకు యూరియా, ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు వంటి ప్రజా సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపై వారితో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. కాగా, కేసీఆర్ ఆరోగ్య సమాచారం అడుగుతూ ఆయన క్షేమంగా ఉండాలని కోరుకుంటున్న వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎక్స్ వేదికగా కేటీఆర్ పేర్కొన్నారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయిల పర్యవేక్షణ కోసం ఒకటి, రెండు రోజులు ఆస్పత్రిలో ఉండాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. మరోవైపు.. కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు యశోద ఆస్పత్రి వైద్య వర్గాలు తెలిపాయి.

**కేసీఆర్‌ను పరామర్శించిన కవిత**

యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. శుక్రవారం తెల్లవారు జామున ఒకసారి, ఆ తర్వాత మరోసారి ఆమె ఆస్పత్రికి వెళ్లి తండ్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

న్యూఢిల్లీ,**జూలై4 (జర్నలిస్ట్ వార్త):** :భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో ' ను శుక్రవారం బహుకరించారు. ఈ దేశం ఓ విదేశీ నేతకు ఈ విశిష్ట గౌరవం ఆపాదించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ కరీబియన్ దేశ పర్యటనలో ఉన్న మోడీ గౌరవార్థం ఇక్కడి ప్రెసిడెంట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు- అయింది. ప్రధాని మోడీ రాజనీతిజ్ఞత, ఆయన కార్యదక్షత, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతల , రెండు దేశాల మధ్య నిర్మాణాత్మక బంధం బలోపేతం వంటి పలు అంశాల నేపథ్యంలో ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ క్రిస్టియనే కార్లా కంగలూ మోడీని ప్రశంసించారు. ప్రధాని మోడీ ఈ చిన్నదేశంలో రెండు రోజుల పర్యటనకు వచ్చారు. ఈ దేశ అత్యున్నత విశిష్ట పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు తాను ట్రినిడాడ్ టోబాగో ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని ప్రధాని తెలిపారు. తాను ఈ పురస్కారాన్ని 140 కోట్ల మంది భారతీయుల పక్షాన స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే మోడీకి ఘనా దేశ విశిష్ట పురస్కారం అందింది. ఈ విధంగా ప్రధాని మోడీకి ఇప్పటివరకూ మొత్తం మీద 25 అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారాలు దక్కాయి. 180 సంవత్సరాల క్రితం బీహార్ ఇతర ప్రాంతాల నుంచి భారతీయులు ఈ దేశానికి వచ్చి స్థిరపడ్డారని, తరతరాలుగా ఈ దేశంతో మనకు అత్యంత పురాతన వారసత్వ బంధం ఉందని, ఇది మరింత పెనవేసుకుపోతోందని పురస్కార స్వీకరణ సభలో మోడీ తెలిపారు.

# ఆత్మాభిమానం మన ఆయుధం




ఎలాంటి ఆయుధాలు లేని సమయంలో గిరిజనులను ఏకం చేసి బ్రిటిషర్లపై పోరాడిన వీరుడని అన్నారు. సాంస్కృతిక ఆత్మ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచుతుంది.. అల్లూరి పేరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశం మొత్తం గుర్తింపు ఉంది.. ఆడవుల నుంచి పుట్టిన పోరాటాలు ఇప్పటికీ గుర్తున్నాయి.. దశాబ్దాల పోరాటాలకు ఆయన మార్గదర్శనం చేశారు.. అడవుల్లో ఆయన పోరాటాలు బ్రిటిష్ వారిని వణికించాయి.. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఆయుధాలు ఎత్తాల్సి వచ్చింది అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆనాటి బ్రిటిష్ పాలకులు ఇక, గిరిజనులపై, వారి భూమి పై ఆంక్షలు విధించారని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గౌరవంగా జీవించుదామని అల్లూరి సీతారామరాజు పిలుపు ఇచ్చారు.. అల్లూరి సీతారామరాజు జీవించిన ప్రాంతాలను కేంద్రం అభివృద్ధి చేస్తుందని అన్నారు. జాతి నిర్మాణంలో గిరిజనుల పాత్ర మరువలేనిది.. ఆదివాసీలను సాధారణ జనజీవనంలోకి తీసుకుని రావాల్సిన అవసరం ఉంది.. 50, 000లకు పైగా ఆదివాసీ గ్రూపులను ఏర్పాటు- చేశాం.. మొదటి సారి గిరిజన మహిళను రాష్ట్రపతి చేశాం.. అల్లూరి సీతారామరాజు సంకల్పాన్ని ప్రతి గ్రామం, ఇంటికి తీసుకుని వెళ్దామని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో క్షత్రియ సేవా సమితి భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాజ్‌నాథ్ మాట్లాడారు. గిరిజనుల కోసం అల్లూరి సీతారామరాజు అనేక పోరాటాలు చేశారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారితో ఆయన పోరాడారని గుర్తుచేశారు. భారత్ కోసం అల్లూరి సీతారామరాజు లాంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ ఇచ్చింది. అడవి నుంచి విప్లవం పుట్టించి బ్రిటిష్ వారిని గజగజలాడించిన వ్యక్తి అల్లూరి అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో ఆధునిక ఆయుధాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి ఆయన. బానిసత్వంతో కాదు ఆత్మాభిమానంతో బతకాలనేది ఆయన నుంచి మనం నేర్చుకోవాలి. అడవి బిడ్డల కోసం అల్లూరి వీరోచిత పోరాటం చేశారు. ఆయన పుట్టిన గ్రామాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చి దిద్దుతున్నామని అని రాజ్‌నాథ్ అన్నారు. బాలికల చదువు కోసం పాఠశాల ల అభివృద్ధి జరుగుతుంది.. 108 సూర్య నమస్కారాలు కేవలం దేహం దారుధ్యం కోసం కాదు.. మానసిక అభ్యున్నతికి ఉపయోగపడతాయి.. క్రమంగా అడవులు నక్సల్స్ కు అడ్డంగా మారాయి.. ఇప్పుడు నక్సల్స్ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతున్నాయి.. ఆగస్టు 2026లోపే నక్సల్స్ ను తుడిచి పెట్టేస్తాం.. నక్సల్స్ చేతిలో బంధీగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి వేగంగా జరుగుతోంది.. వేగంగా గ్రోత్ కారిడార్ లుగా అభివృద్ధి చెందుతున్నాయి.. కనీసం నెట్వర్క్ లేకపోయేది.. టీ-వీలు, ల్యాప్ టాప్ లు, మొబైల్ టవల్ లు కూడా లేకుండాపోయాయి.. 8 వేల టవర్లను ప్రారంభించేం దుకు సిద్ధం గా ఉన్నాయని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పహెల్గామ్ లో దాడి తరువాత ఆపరేషన్ సింధూర్ తో ధైర్యం, ధర్మం, ఖర్మను పరిచయం చేశామని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పుకొచ్చారు. రామాయణంలో హనుమంతుడు చేసిన పనే ఇప్పుడు మనం చేశాం.. మనల్ని ఎవరు చంపారో వారిని మాత్రమే చంపాం.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే తగిన సమాధానం చెబుతాం.. న్యాయం అందిరికీ సమానంగా దక్కాలి.. హనుమాన్ స్ఫూర్తిగా 'ఆపరేషన్ సిందూర్' కొనసాగిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్‌తో పాటు- ప్రపంచానికి మనం బలమేంటో చూపించామన్నారు. పాక్ ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశాం తప్ప.. పౌరులను కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు షెకావత్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చినుకు పడితే చిత్తడే

**- గ్రామ ప్రజల ఆవేదనను పట్టించుకోని అధికారులు**

**నాకేమి తెలియదు నేను నామ మాత్రంగానే ఉంటున్నాను.**

**-ఎంపిడివో. అనిత సమాధానం.**





**ములుగు/జూలై4(జర్నలిస్ట్ వార్త):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో సైడ్ కాలువలు లేకపోవడం వల్ల వర్షపు నీరు నేరుగా ఇళ్లలోకి ప్రవహిస్తూ స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామ రహదారి పై నిలిచిపోయిన నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి సమస్య మల్లి పునరావృతమవుతున్న సమస్యపై గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీఓ. కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్ సమస్యపై మండల కేంద్ర ప్రజలు గ్రామస్థులు కన్నాయిగూడెం ఎంపిడిఓ అనిత కు సమస్య వివరిస్తుండగా ఎంపిడివో మాట్లాడుతూ మాకు ఏమి తెలియదు, నేను నామమాత్రంగా ఉన్నానంటూ గ్రామస్తులకు అసంతృప్తికర సమాధానం ఇచ్చినట్టు గ్రామస్థులు తెలిపారు. అంతటితో ఆగకుండా ఈ సమస్య పై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయండి అంటూ ఎంపిడివో చేతులెత్తేసినట్లు వ్యవహరించారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీ గ్రామ వైస్ ప్రెసిడెంట్ మనోజ్ స్పందిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలపై పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ను అధికారులను అప్రమత్తం చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఎంపిడివో ను ప్రశ్నించినా మా వల్ల కాదు. ఎమ్మెల్యే ను లేదా ఎంపీ ని అడగండి అనే తీరుతో ప్రజలను నిరాశకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్య పై ములుగు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కు బీజేపీ సిద్ధం

సత్తుపల్లి/జూలై4(జర్నలిస్ట్ వార్త):స్థానిక సంస్థల ఎన్నికల కు బీజేపీ సిద్ధంగా ఉందని మండల అధ్యక్షులు శివకృష్ణ అన్నారు. శుక్రవారం సత్తుపల్లి మండలంలో బేతుపల్లి, పాకలగూడెం గ్రామంలో భుత్ నెంబరు 239, బుత్ నంబర్ 238 సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివ కృష్ణ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు ఏసూరి రాజారావు, షేక్ సుభాని అధ్యక్షతన ఈ కార్యక్రమం గురించి మండల అధ్యక్షులు శివకృష్ణ మాట్లాడుతూ మోడీగారి 11 ఏళ్ల పరిపాలన గురించి జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు తెలియజేయడం జరిగింది. అలాగే ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలు ఎలక్షన్ ఎప్పుడు వచ్చినా సరే పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని వారికి చెప్పడం జరిగింది.అనంతరం వీరం రాజు, సుదర్శన్ మిశ్రా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు





సమీపిస్తున్న తరుణంలో మండల వ్యాప్తంగా అన్ని బూత్ లలో భూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం చేస్తూ స్థానిక సమస్యల పై దృష్టి పెట్టాలని , గ్రామ పారిశుధ్యం పై దృష్టి పెట్టి సమస్య పరిష్కారం దిశగా చూడాలని, ప్రతి బూత్ లలో పచ్చదనం పరిశుభ్రత పాటించేలా చూడాలని అదేవిధంగా ప్రతి చోటా మొక్కలు నాటాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కన్వీనర్ వీరం రాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, సీనియర్ నాయకులు మట్టా ప్రసాద్, చీకటి వసంతరావు, ఏచూరి ఈశ్వర్,షేక్ హుస్సేన్ బి, చిన్న శెట్టి రాటాలమ్మ, పటన్ జయరబి,విజయ , అల్ల రమణ మహిళా కార్యకర్తలు, ,ప్రజలు పాల్గొన్నారు

# వరదల నేపథ్యంలో ప్రజలకు ప్రాణహాని కలగకుండా చూడాలి





**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి/జూలై4(జర్నలిస్ట్ వార్త):** వరదల నేపథ్యంలో ప్రజలకు ప్రాణహాని కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వరద సహాయక చర్యలపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, పశు సంవర్ధక, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విద్యా, అగ్నిమాపక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదలు ఎపుడు సంభవిస్తాయో తెలీదని యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారిగా వరద సహాయక చర్యలపై కార్యా చరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ముంపు గ్రామాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుపై తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలానికి ఫ్లడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటులో ప్రాధాన్యతగా ఫంక్షన్ హాళ్లు, రైతు వేదికలు, అవసరమైతే పాఠశాలలను ఉపయోగించాలని సూచించారు.ఇరిగేషన్ అధికారులు చెరువుల పటిష్టతను పరిశీలించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, చెరువు కట్టల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. 2022-23 వరద అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరద నీరు రహదారులపై చేరిన సందర్భాలలో బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రజల రాకపోకలను నియంత్రించాలని, తగు జాగ్రత్తలతో అత్యవసర సేవలు మినహా ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రసవ సమయం దగ్గరలో ఉన్న గర్భిణీ మహిళలను గుర్తించి ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. అత్యవసర వైద్య సేవలకు. మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అవసరమైన ఔషధాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజల రక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలతో పాటు పశువుల రక్షణ కూడా చాలా ముఖ్యమని, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల నుండి ఎత్తయిన ప్రదేశాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు, వరదలు వచ్చినపుడు విద్యుత్తు ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని, ముందస్తుగా మంచినీటి పైపులు, కుళాయిలు పరిశీలించి లేకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలల నివేదిక ఇవ్వాలని, ఆర్ అండ్ బి అధికారులు ధ్రువీకరణ తదుపరి కూల్చివేత చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతి, మున్సిపల్ అధికారులు పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని తెలిపారు. వరదల సమయంలో అత్యవసర సేవలకు కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర సేవలకు అగ్నిమాపక, ఎస్డీఆర్ ఎఫ్ టీములు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, డిఎస్పీ సంపత్ రావు, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యా, పంచాయతి రాజ్, విద్యా, వైద్య, డిఆర్డీఓ, అగ్నిమాపక శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం





**చెన్నారావుపేట/జులై4(జర్నలిస్ట్ వార్త):** స్వామి వివేకానంద జీవితం నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్న బి ఆర్ఎస్ చెన్నారావుపేట మండల పార్టీ ఇన్చార్జి బాలల వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జంక్షన్లో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద విగ్రహానికి,వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, జున్నుతుల రాంరెడ్డి,ఎండీ రఫీ, బానోతు గణేష్ విజయ రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య ఉపసర్పంచ్ శ్రీధర్ రెడ్డి మరియు ఇతర మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్రబెల్లి పుట్టిన రోజు వేడుకలు



**పర్వతగిరి/జూలై4(జర్నలిస్ట్ వార్త):** మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగ్రామం పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ , మండల ఎన్నికల ఇంచార్జి జేరిక రమేష్, బుద్దే వెంకన్న, మాజీ జెడ్పిటిసి లునవత్ పంతులు , ఏయంసి మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ జిల్లా రైతుబంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ మండల రైతుబంధు కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, మండల ఇంచార్జి లు నేరెళ్ల రాజు, వీర బిక్షపతి,మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మట్టపెల్లి లావణ్య,మాజీ సర్పంచులు ఏర్పుల శ్రీనివాస్,అమడగాని రాజు యాదవ్, గోనే సంపత్ మట్టపెల్లి చిన్న మాధవరావు తౌటి దేవేందర్, చౌటపల్లి మాజీ సొసైటీ చైర్మన్,గంధం బాలరాజు చింతల శ్రీనివాస్, బూర శ్యామ్, మాజీ ఉపసర్పంచ్ దర్నోజు దేవేందర్, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు భూక్య రవి, సూర రమేష్, బోట్ల కిష్టయ్య, జూలపెల్లి దేవేందర్ రావు, బాల్లే వెంకట్ రాజు, మాజీ సర్పంచ్ సాయిలు,భూక్య వీరన్న, జంగిలి బాబు, జంగిలి యాకయ్య, పెర్వరం రతన్ బాబు, మసాని వెంకట్, పిట్టల రాజు, దొమ్మటి రాజు,భూక్య వీరన్న, మేరుగు వెంకన్న, సినపెల్లి అజయ్, ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాజన సోషలిస్ట్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులుగా బొమ్మెర రాజు మాదిగ

**పర్వతగిరి/జూలై4(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండల కేంద్రంలో ఎంఎస్పి ఎంఆర్పిఎస్ మండల సదస్సు మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్ వంగూరి ఆనంద్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ట మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ఊ రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ జిల్లా కో ఇన్చార్జి సందే మాదిగల హాజరై ఎన్నికచేశారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులుగా బొమ్మెర రాజు మాదిగ మాట్లాడుతూ తనఎన్నికకు సహకరించిన మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ కి ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎంఎస్పి జిల్లా జిల్లా కార్యదర్శి జిల్లా ధర్మయ్య మాదిగకి కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా మాజి మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**



**రాయపర్తి/జులై 4(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజి మంత్రి,బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,బందేల బాలరాజు,బద్దం వేణుగోపాల్ రెడ్డి,మాజి సర్పంచ్ గారే నర్సయ్య,గాదె రవీందర్ రెడ్డి,కుందూరు యాదగిరి రెడ్డి,భాషబోయిన సుధాకర్,చిలువేరు సాయి గౌడ్,గజవెల్లి ప్రసాద్,పోగులకొండ వేణు,ఎండీ యూసఫ్,సంకినేని ఎల్లస్వామి,ముద్రబొయిన సుధాకర్,చందు రాము, చందు సతీష్,ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్,చందు లక్ష్మన్, ఉబ్బని మధు,పిరని రాజు, గారే నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రావు మృతి పార్టీకి తీరని లోటు



**రాయపర్తి/జులై4(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళపల్లి శ్రీనివాస్ రావు అనారోగ్యంతో మరణించగా శుక్రవారం శ్రీనివాస్ రావు పార్థివ దేహానికి మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగల్లు వైన్ షాప్ లో చోరీ



**పర్వతగిరి/జూలై4(జర్నలిస్ట్ వార్త):**ఏనుగల్లు వైన్ షాప్ లో శుక్రవారం చోరీ జరిగిందని షాపు యజమాని మెరుగు రఘుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏనుగల్లు గ్రామంలో రాజన్న వైన్స్ లోకి ప్రవేశించి నగదు రూపాయలు 51,000, మద్యం రూపాయలు.33,400 మొత్తం రూపాయలు.84,400 దొంగతనం జరిగిందని స్థానిక పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. వైన్స్ షాపు యజమాని ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశిష్ట స్పందన

**హుజురాబాద్/జూలై4(జర్నలిస్ట్ వార్త):**




కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో కంటి చికిత్స అవసరం నేపథ్యంలో వీరందర్నీ శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి నేతృత్వంలో ఫౌండేషన్ వ్యవసాయపక అధ్యక్షుడు సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి శుక్రాలు కలిగి ఉండి చిన్నచిన్న కురుపు లు గడ్డలు కలిగి ఉన్న వారిని చికిత్స అవసరమైన వారిని ఎంపిక చేసి వారందరినీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి హైదరాబాద్ కంటి ఆసుపత్రికి తరలించి కంటి చికిత్స జరిపిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరం నిర్వహించి ప్రజలకు కంటి చూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతానని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ ఇలాంటి ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియం చేసుకొని చీకటి బతుకులోని వెలుగు నింపుకోవాలని జైపాల్ రెడ్డి తెలియజేశారు. మొదటి వైద్య శిబిరంలో భాగంగా 3000 మందికి పరీక్షలు నిర్వహించి 500 మందికిపైగా ఆపరేషన్ నిర్వహించి మిగతా వారికి కంటికి సంబంధించిన చుక్కల మందు పంపిణీ చేయడం జరిగిందని జయపాల్ రెడ్డి తెలియజేశారు. గ్రామానికి చెందిన కంటి పరీక్ష చేయించుకున్న గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# నిరంతర ప్రజా సేవకుడు ఎర్రబెల్లి



**రాయపర్తి/జులై4(జర్నలిస్ట్ వార్త):**నిరంతర ప్రజా సేవకుడు.. నిస్వార్థ నాయకుడు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు గూబ అశోక్ అన్నారు. శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వృద్ధులకు, ప్రయాణికులకు బిర్యానీ ప్యాకెట్స్, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. నిస్వార్థ ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం ఎర్రబెల్లి దయాకర్ రావు అని కొనియాడారు. ఆయన చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను ఆదుకోవడం ఎర్రబెల్లి నైజం అని తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, పార్టీ యూత్ నాయకులు చెడుపాక కుమార్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, మండల శ్రీధర్, సుమన్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నేతకు ఘన నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

## శోక సంద్రంలో ఖమ్మంరూరల్ మండల టీడీపీ అభిమానులు

**ఖమ్మం బ్యూరో/జూలై4(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మంరూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు అని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరం: ఖమ్మంరూరల్ మండల పార్టీ అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్, అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది, ఖమ్మం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించిందనడంతో మెరుగైన వైద్యం కోసం తన అనుచరులు హుటాహుటిన హైద్రాబాదు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు, వారి పార్థివ దేహాన్ని ముందుగా తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సందర్శనార్థం ఉంచారు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్, వారికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు, తన కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు, వారి మరణం టీడీపీ పార్టీకి తీరని లోటని వారు పార్టీకి చేసిన సేవలను పలువురు నాయకులు గుర్తుచేసుకున్నారు, అనంతరం వారి



స్వగృహం అయిన నాయుడుపేట గ్రామానికి తీసుకు వెళ్లి నాయకులు కార్యకర్తలు అభిమానులు సందర్శించి ఘననివాళులు అర్పించారు. తదుపరి కార్యక్రమంగా ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, పాలేరు నియోజకవర్గం టీడీపీ భాధ్యులు కొండబాల కరుణాకర్ కొంత దూరం వరకు దివంగత సానబోయిన శ్రీనివాస్ గౌడ్ పార్థివ దేహం పాడె మోసారు అనంతరం మేళతాళాలతో అంత్యక్రియలు జరిగాయి, అంత్యక్రియలలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా మండల నాయకులు, అభిమానులు కార్యకర్తలు భారీ జన సందోహంతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమనకి జిల్లా నాయకులు కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, ప్యారిస్ వెంకన్న, గుండెపిన్ని నాగేశ్వరరావు, కూచిపూడి జై, చంద్ర రవి, అబ్దుల్ మజీద్, చింతనిప్పు నాగేశ్వర్ రావు, బోడేపూడి రవి, కొలికొండ మురళీ, గడిపూడి వెంకటేశ్వర్లు, కొప్పుల నాగేశ్వరరావు, సుందర్



రామిరెడ్డి, మందపల్లి కోటేశ్వరరావు, పాలడుగు క్రిష్ణ ప్రసాద్, చుండూరు రాజరాజేశ్వరి, నల్లమల రంజిత్, పెనుగొండ ఉపేందర్, తాత సుధాకర్, నల్లమాస మల్లయ్య , అరెకట్ల కొండలరావు, నామా ప్రసాద్ , రావుట్ల సత్యనారాయణ, మైనేని రవి కుమార్, నాగార్జున శ్రీనివాస్, చేతుల నాగేశ్వరరావు, నరాటి బాలక్రిష్ణ, గార్ల సైదులు, తాడిశెట్టి స్వాతి ఉపేందర్, చావా రామారావు, చావా అజయ్, నల్లమోతు సత్యనారాయణ, కర్ణాటి అశ్వనీకుమార్, ఉన్నం శ్రీనివాస్, మందపల్లి రజని, మేకల సత్యవతి, మంగమ్మ, తలపనేని జయరాం, ఓర్సు కృష్ణ, జేమ్స్, విజయ్, తదితరులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు.

# సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

## - కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య

**నర్సంపేట/జూలై4(జర్నలిస్ట్ వార్త):**

సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రజాకార్ల చేతిలో ఆనాడు ప్రజలందరూ నలిగిపోతున్న సందర్భంలో వెట్టి చాకిరి మహిళలపై అకృత్యాలు భూస్వాముల ఆగడాలు బాంచన్ కాల్మొక్త అన్న ఆనాటి రోజుల్లో దొడ్డి కొమరయ్య. రజాకారులకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడాడని తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు గా దొడ్డి కొమరయ్య రజాకారుల రాక్షసత్వానికి బలయ్యాడని అలాంటి పోరాట పటిమగలిగిన వీరుడు దొడ్డి కొమరయ్య అని ఆయన కొనియాడారు రజాకారమూకలు రాక్షసత్వంగా ప్రజలపై పడి వారి మానప్రాణాలను దోచారని వారికి ఆర్థిక సమానత్వం లేకుండా వారికి సొంత భూములు లేకుండా మొత్తం భూములను లాగేసుకున్నారని వారి భూముల్లోనే వారిని కూలీలుగా మార్చిన రజాకార్ల వ్యవస్థకు



వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు ఈనాటి పాలకవర్గ రాజకీయాలు ప్రజలను మభ్యపెట్టి పరిపాలన కొనసాగించే ఒక దుర్మార్గమైన సంస్కృతిని ఈనాటి రాజకీయ వ్యవస్థ తీసుకొస్తుందని ఆనాడు ప్రజల మధ్య ఐక్యత ఉండేది అని కుల మతాలకతీతంగా ప్రజలందరూ కలిసి ఉండేవారని తెలంగాణ ప్రాంతంలోని ప్రజలందరూ ఐక్యంగా కదిలి రజాకార్లకు వ్యతిరేకంగా వారి ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని ఆ పోరాటంలో 4,000 మంది ప్రజలు కమ్యూనిస్టులు నేల కొరిగారని ఆ పోరాటంతోనే తెలంగాణ ప్రాంతంలో పది లక్షల ఎకరాల భూముల పంపిణీ జరిగిందని అలాంటి గొప్ప పోరాటంలో దొడ్డి కొమరయ్య మరణం తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిందని ఆయన అన్నారు నేటి రాజకీయ వ్యవస్థ కులం పేరుతోనే మతం పేరుతోనే ప్రజల మధ్య వైశ్యామ్యాలను సృష్టించి ప్రజలను ఐక్యం కాకుండా కులం మతం పేరుతో విడదీసే కుటిల రాజకీయ వ్యవస్థ దేశంలో నిర్మాణమై ఉండడం అది ప్రజలను రోజురోజుకు వెనుకబాటుకు గురిచేస్తుంది పాలక ప్రభుత్వాలు పోరాటాలకు ప్రజలు సంయుక్తం కావాలని అదే దొడ్డి కొమురయ్యకు నిజమైన నివాళు లు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ళ సాంబయ్య పుచ్చకాయల నరసింహారెడ్డి మొగులూరు శారద ఎస్.కె అన్వర్ బస్కే మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు గూడెం లో పడకేసిన పారిశుద్ధ్యం



**వేంసుర్/జూలై 4(జర్నలిస్ట్ వార్త):** వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడే పెరిగిపోయి తీవ్ర ఇబ్బందులు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ తిరగకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకు పోయిందన్నారు. ఈ విషయం మీద పంచాయతీ సెక్రెటరీ కి తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. కావున మండల స్థాయి అధికారులు ఈ సమస్యను పట్టించుకోని పరిష్కరించాలని కోరుచున్నారు. వర్షాలు కురుస్తున్న ఈ సమయంలో ఈ రకమైన వాతావరణం ఉన్నట్లయితే వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కనుక త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# పెనుబల్లి మండలంలో యూరియా కొరత పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు



**పెనుబల్లి/జూలై 4(జర్నలిస్ట్ వార్త):** పెనుబల్లి మండలంలో యూరియా కొరత ఉందని, వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు అన్నారు.శుక్రవారంపెనుబల్లి మండలం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు మాట్లాడుతూ పెనుబల్లి మండలం లో యూరియా 60 శాతం సొసైటీకి 40 శాతం ప్రైవేట్ డీలర్లకు. అయితే పెనుబల్లి మండలం లో ఒకే డీలర్కు 50 టన్నుల యూరియా ఇవ్వటం జరిగింది ఆ డీలరు అతని ఖాతాదారుల వరకే యూరియా ఉన్నది మిగిలిన వారికి నా దగ్గర దొరకట్లేదు అనే సమాధానం ఇస్తున్నారు . దళారులు యూరియా బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు అయినా పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వెంటనే యూరియా బస్తాలను సొసైటీ ద్వారా పంపిణీ చేయాలని భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ నుంచి కోరారు.

ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు,మండల కార్యదర్శి కోటా సుధాకర్,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చక్కిలాల మంగేశ్వరరావు పెనుబల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ కాటిని శివకృష్ణ పాల్గొన్నారు.

# అరుణాచల గిరి ప్రదక్షణకు సత్తుపల్లి నుండి ప్రత్యేక ఆర్టిసి బస్

**సత్తుపల్లి/జూలై4(జర్నలిస్ట్ వార్త):**



గురు పౌర్ణమి రోజు అరుణాచల గిరి ప్రదక్షణకు సత్తుపల్లి డిపో నుంచి అరుణాచలం కు ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్ (2ం2పుష్ బ్యాక్ సీట్లు) ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈనెల 8న సాయంత్రం ఏడు గంటలకు బయలుదేరి మార్గమధ్యంలో కాణిపాకం,గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం పౌర్ణమి రోజు(జూలై 10)న అరుణాచలం చేరుకుంటుందని చెప్పారు. అక్కడ గిరి ప్రదక్షణ అనంతరం సత్తుపల్లికి తిరుగు ప్రయాణం అవుతుందని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# మహనీయులకు ఘనంగా నివాళులు



**వర్ధన్నపేట/జులై4(జర్నలిస్ట్ వార్త):**యువత కు స్ఫూర్తి ప్రదాత దేశ ఔన్నత్యాన్ని విశ్వ వ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద 128 వ వర్ధంతి,మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 129 వ జయంతి, జాతీయ పతాక రూపకర్త పింగిలి వెంకయ్య వర్ధంతి, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఇల్లంద గ్రామంలోని వివేకానంద విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంకు మేనేజర్ లెనిన్ పాల్గొని ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మోడెమ్ కుమారస్వామి , నాంపల్లి యాకయ్య, చీపురు వెంకటస్వామి, సిద్ధోజు సురేష్, నాంపల్లి శ్రీనివాస్, కత్తి రాజు, ఎండి యాకూబ్, సట్ల అనిల్, సమ్మెట లక్ష్మీనారాయణ, సంగినేని భీమరాజు, బొడ్డుపెల్లి సాయిలు, గాండ్ల బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి/జూలై4(జర్నలిస్ట్ వార్త):** బీసీ సామాజిక ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. దొడ్డి కొమురయ్య బహుజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడని, బీసీల సామాజిక, రాజకీయ అభివృద్ధికి ఆయన పోరాటం నిర్దేశకంగా నిలిచిందన్నారు. ఆవిర్భావం నుండి ఆత్మత్యాగం వరకు ప్రతి ఘట్టం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,
బీసీ సంక్షేమ అధికారి. క్రాంతి కిరణ్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి/జూలై4(జర్నలిస్ట్ వార్త):** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత రోశయ్యకు దక్కుతుందని తెలిపారు. సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం చెయ్యాలి

**జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు**



**తల్లాడ/జూలై4(జర్నలిస్ట్ వార్త):**
ఆర్ఎస్ఎస్, మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై జూలై 9న ఆల్ ట్రేడ్ యూనియన్ ల ఆధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

**జులై 9 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె గోడ పత్రికలను ఆవిష్కరణ**

తల్లాడ లో శుక్రవారం జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారుపాల్గొని మాట్లాడుతూ దేశ ప్రజల సంపదతో నిర్మించినటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తూ,చౌక ధరల కు అంబానీ,అదానీ లకు దార దత్తం చేస్తుందని,కార్పోరేట్ లకు ఊడిగం చేస్తుందని అన్నారు. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. అనేక పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా సవరణలు చేశారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర ప్రమాదకరమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గానికి ఉపాధి భద్రత, సామాజిక భద్రత లేని నేపథ్యంలో కార్మిక చట్టాలను, హక్కులను హరించడం సిగ్గుచేటు అన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమలలో, సంస్థలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానం పెరుగుతున్నదని దీనితో కార్మికుల చట్టబద్ధహక్కులు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కనుమరుగవుతున్నాయని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతు కార్మికుల పై తీవ్ర ప్రభావం తో కనీస వేతనాలు పెరగకపోగా తరిగిపోతున్నాయని, కార్మిక వర్గ జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, వారి కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రతి కార్మికుడికి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ దిగ్గజాలైన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్ అండ్ టి చైర్మన్ సుబ్రహ్మణ్యం, ఓలా ఫౌండర్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మాస్క్ లాంటి ధనవంతుల కు తలొగ్గి మోడీ ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధాన స్థానంలో 12 లేదా 13 గంటలు కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవడానికి,శ్రమ దోపిడి చేయడానికి తహతహలాడుతున్నారని అన్నారు. కేజీబీవీ మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి,గ్రామ పంచాయతీ,మున్సిపల్ వర్కర్స్ పై తీవ్ర పని భారం,తక్కువ వేతనాలు, చెల్లిస్తూ అదనపు పని భారం ఉన్న పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. దేశంలోని 50 కోట్ల మందికార్మిక వర్గం ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా తల్లాడహమాలి బ్రాంచ్ కమిటీ నాయకులు జె వెంకటేశ్వర్లు రాఘవ డి రమణ సిహెచ్ నరేష్ టి శ్రీను వై వెంకటేశ్వర్లు నారాయణ రామకృష్ణ ద్వారక కృష్ణ నాగయ్య బడే మియా సిహెచ్ రాఘవవెంకన్న కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ నుండి ఛలో హైదరాబాద్‌కు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు




**హుజురాబాద్/జూలై4(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఛలో హైదరాబాద్ భారీ బహిరంగ సభకు హుజురాబాద్ నుండి శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు,హుజురాబాద్ మండలంతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు చేరుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్అ నే నినాదాలతో కార్యక్రమ ప్రాంగణాన్ని ఉద్వేగభరితంగా మార్చారు. కార్యక్రమంలో పార్టీ విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం వంటి అంశాలపై నేతలు ప్రశంగించ్చారు. కాంగ్రెస్ పార్టీ పునరుద్ధానానికి ఈ కార్యక్రమం ఒక కొత్త దిశగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే**







**ధర్మసాగర్/జూలై4 (జర్నలిస్ట్ వార్త):** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే గారు అన్నారు, శుక్రవారం రోజున ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గ్రామ మండలైక్య సంఘాల మహిళలు, ఆశా వర్కర్లు ఆంగన్ వాడి టీచర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ ముక్కు పచ్చులారని ఆడపిల్లలకు మూడు ముళ్ళతో భవిష్యత్ నాశనం చేయవద్దని, చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో వారు రాణించుటకు కృషి చేయాలని, అందుకు తగినట్లుగా ప్రభుత్వం కస్తూర్బా గాంధి బాలికా విద్యాలయాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసాయని వారు ఏ రంగమైతే కోరుకుంటారో ఆ రంగంలో అభివృద్ధి చెందుటకు తల్లి తండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
పద్దెనిమిది సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరమని, అందుకు సహకరించిన వారు చట్టం ప్రకారం శిక్షార్హులని అన్నారు.
బాల్య వివాహాల నిర్మూలన కోసం అర్చక సమాఖ్యతో పాటు పురోహితులు అనేక విధాలుగా అవగాహన సదస్సులు నిర్వహించాలని
గ్రామీణ ప్రాంతాలలోని పురోహితులు సైతం సహరించాలని అయితే వయసు ధృవీకరణకు చాలా మంది ఆధారు కార్డు తీసుకువస్తే నిరాకరించి, పుట్టిన తేది సర్టిఫికెట్ మాత్రం సంబంధిత జనన మరణ అధికారి, లేదా సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్ ఇచ్చిన వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకొని వివాహాలు చేయాలని, ఆ దిశలో కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సదానందం గారు, ఎంపిడిఓ అనిల్ కుమార్ గారు, ఎంఈవో రందాన్ గారు, హనుమకొండ సిడిపీవో ఎం విశ్వజ, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ హైమావతి గారు, ఏపీఎం అనిత, ఐసీడిఎస్ సూపెర్వైసోర్ ఝాన్సీ, జిల్లా మిషన్ శక్తి కోర్డినేటర్ : కళ్యాణి, ఎస్. ఐ. షైక్ జానీ పాషా మరియు తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ పాడే మోసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**పెద్దపెండ్యాల మాజీ సర్పంచ్ తోట స్రవంతి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే**
**మాజీ సర్పంచ్ తోట స్రవంతి గారి అకాల మరణం బాధాకరం.**



**ధర్మసాగర్/జూలై4(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి అంత్యక్రియల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని స్వయంగా పాడే మోసారు. ప్రతి నిత్యం గ్రామానికి, గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఉండే తోట స్రవంతి గారి అకాల మరణం తీరని లోటని అన్నారు. గ్రామ సర్పంచ్ గా పెద్దపెండ్యాల గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించరు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలియజేశారు. మృతురాలి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లారీలు ఢీ.. ముగ్గురి సజీవ దహనం

**మరిపెడ జూలై4 (జర్నలిస్ట్ వార్త):**
: రెప్పపాటులో మూడు నిండు ప్రాణాలు అ గ్నికి ఆహుతయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగి ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ మృత్యువాత పడ్డారు. ఈ హృ దయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజి సమీపంలోని జాతీయ రహదారి 563పై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం, జోద్‌పూర్, కేజర్ల ప్రాంతానికి చెందిన రాజురాం చౌదరికి ఇద్దరు కుమారులు. లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం నడుపుకుంటూ జీ వనం సాగిస్తున్నారు. అందులో భాగంగానే చేపల దాణా కోసం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ వెళ్లిన తండ్రి, చిన్న కుమారుడు సర్వణ్ రాం (23) రెండు లారీలతో విజయవాడ నుంచి రాజస్థాన్‌కు లారీలతో బ యల్దేరారు. కుమారుడు లారీ ముందు వస్తుండగా పది నిమిషాల వ్యవధిలో తండ్రి లారీ వెనుక నుంచి వస్తోంది. అదే క్రమంలో వరంగల్ జి ల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి పరిధిలోని రాంనాథ్



తండాకు చెం దిన గుగులోత్ గణేష్ (30) కరీంనగర్ నుంచి గ్రానైట్ లోడుతో కాకినాడకు వెళ్తున్నాడు. మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజీ సమీపంలో సర్వణ్ రాం నడుపుతున్న లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కరీంనగర్ నుంచి కాకినాడకు గ్రానైట్ లోడుతో వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాళ్లు క్యాబిన్లపైకి దూసుకురావటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి డ్రైవర్లు గుగులోత్ గణేష్, సర్వణ్, రాం క్లీనర్ బర్గత్ ఖాన్ (23) సజీవ దహనమయ్యారు. స్థానికులు స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో కొడుకు లారీ వెనకాలే వస్తున్న తండ్రి రాజురాం చౌదరి తన కుమారుడి వాహనం ప్రమాదానికి గురైనట్లు గుర్తించాడు. మృతుడు గణేష్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. క్లీనర్ బర్గత్ ఖాన్‌కు కూడా ఇటీవలే వివాహమైనట్లు తెలుస్తోంది. జాతీయ రహదారిపై లారీలు దహనమవుతుండటంతో రెండు వైపులా భారీగా వాహనాలు నిలిపోయాయి. రాకపోకలకు అంతరాయం కలుగకుండా అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సిఐ రాజ్ కుమార్, ఎస్ఐలు బొలగాని సతీష్, గంద్ర సంతోష్ జెసిబిల సహాయంతో ప్రమాదానికి గురైన లారీలను పక్కకు జరిపి ట్రాఫిక్‌ను పునరిద్ధరించారు. మృతుడు గణేష్ భార్య అనసూర్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసిన అనిమిరెడ్డి కృష్ణారెడ్డి



**హైదరాబాద్/జూలై )4(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ గ్రామ, పట్టణ, మండల అధ్యక్షుల,క్రియాశీల కార్యకర్తల సమ్మేళనం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న కార్యక్రమానికి బయలుదేరే ముందు, వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా అనిమిరెడ్డి కృష్ణారెడ్డితో పాటు వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఉన్నారు. పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ, స్థానిక సమస్యలపై ఇరువురు నేతలు క్లుప్తంగా చర్చించుకున్నారని తెలిసింది. నాగరాజుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమ్మేళనం కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో నూతనోత్సాహాన్ని నింపుతుందని, రాబోయే ఎన్నికలకు పార్టీని మరింత బలోపేతం చేస్తుందని ఇరు నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
శనివారం 5 జులై 2025

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు




**ఐనవోలు/జులై4(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మండలం లొ ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు జరుపుకొన్నారు. శుక్రవారం గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు యాదవ్ దొడ్డి కొమురయ్య చిత్రపటనికి పూలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో జులై 4 అతి ముఖ్యమైన రోజు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి అంకురార్పణ జరిగిన రోజు. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ వీర తెలంగాణ పోరాటాన్ని రగిలించిన అగ్గి రవ్వ.. దొడ్డి కొమరయ్య అమరుడయిన రోజు. కొమురయ్య అమరత్వానికి నేటితో 79ఏండ్లు నిండుతున్నాయి. దొడ్డి కొమురయ్య యాది.. వీర తెలంగాణ పోరాట స్ఫూర్తి.. నేటి తరానికీ మార్గదర్శనమై, నేడు మనం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి స్వదేశీ రాజు నిజాంకు వ్యతిరేకంగా ఎలాంటి ఉద్యమాలు చేయకూడదంటూ ఆయన స్వామి రామానంద తీర్థను మందలించి ఆదేశాలు జారీ చేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంగం శ్రీనివాస్ సొసైటీ అధ్యక్షులు ఉడుత చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు



**వర్ధన్నపేట/జులై4(జర్నలిస్ట్ వార్త):** మాజీ మంత్రి వర్ధన్నపేట అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి బాణాసంచాలు కాల్చి వర్ధన్నపేట ప్రభుత్వ దవాఖానలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధు, ఎన్నికల ఇంచార్జ్ చింతల.యాదగిరి, మాజీ ఎంపీపీ అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ ఆత్మ చైర్మన్ గోపాల్రావు, మాజీ మార్కెట్ చైర్మన్.సంపత్ రెడ్డి వివిధ గ్రామాల ఇన్చార్యులు దుగ్యాల.మాధవ రావు, ఎరుగొండ.వేణుగోపాలరావు,పెంచాల కుమార స్వామి,సిల్వర్ కుమార స్వామి,మాజీ సర్పంచులు సుంకరి.సాంబయ్య, కర్ర.వెంకటరెడ్డి, పిట్టల రాజు,మాజీ ప్రధాన పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీను, కొండేటిసంపత్,బొచ్చు జ్యోతి యాదగిరి,తిరుప సురేష్,ఎండి రహీం, మర్త.సారంగపాణి, జగిల్ల.వీరాస్వామి, కంకర్ల.మహేష్,బాచాల.సాయన్న,బొడ్డుపెల్లి. శ్రీకాంత్,సత్తుపల్లి.ఎల్లయ్య,యాకంబ్ర చారి,మో,,వారు పాల్గొన్నారు.

# ఎల్కుర్తి శివారులో కేటాయించిన సైనిక్ స్కూల్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి.

### పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

### తక్షణ విద్యాశాఖకు మంత్రి కేటాయించాలి

### ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్







**ధర్మసాగర్/జూలై4(జర్నలిస్ట్ వార్త):** ఏలుకుర్తి శివారులో కేటాయించిన సైనిక్ స్కూల్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ధర్మసాగర్ మూడవ మండల మహాసభ శుక్రవారం బీ. హేమంత్ అధ్యక్షతన ధర్మసాగర్ మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ హాజరై మాట్లాడుతూ గతంలో ధర్మసాగర్ ఎల్కుర్తి శివారులో సర్వేనెంబర్ 160 గల భూమిలో సైనిక్ స్కూల్ ను ప్రతిపాదిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపోజల్ ఇచ్చి 50 ఎకరాల భూమిని రెవేన్యూ డిపార్ట్మెంట్ సర్వే చేసి క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. ఇటీవల కాలంలో ప్రభుత్వం మారిన తర్వాత గత ప్రభుత్వంలో ఇచ్చిన ప్రపోజల్స్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధర్మసాగర్ మండలం ఏలుకుర్తి శివార్లో ఏర్పాటు చేయాల్సిన సైనిక్ స్కూల్ ను సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో కి తరలిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్న తరుణంలో ప్రస్తుత ప్రభుత్వం , లోకల్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు చొరవ తీసుకొని సైనిక్ స్కూల్ ని ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి శివారులో సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడియం శ్రీహరి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వర్షాకాలం వచ్చిన తరుణంలో సంక్షేమ హాస్టల్లో కిటికీలకు జాలిలు, హాస్టళ్లకు కాంపౌండ్ వాల్, తదితర సమస్యలు ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్షాకాలం వచ్చిన సందర్భంలో వర్షపు నీరుకు పాత హాస్టల్ భవనాలు గోడలు కూలి అతి పెద్ద ప్రమాదం పొంచి ఉందని , శిథిలవస్థలో ఉన్న భవనాలను కూల్చి నూతన భవనాలు నిర్మించాలని, ఎస్సీ, బీసీ, సంక్షేమ హాస్టల్లో, కేజీబీవీ, ఎం జె పి, సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లావ్యాప్తంగా సమయపాలన పాటించని వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం వల్ల జిల్లావ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురై విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ ని, అటెండర్స్ ని, రిక్రూట్ చేయాలని కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలో సమస్యలు గుర్తించి సదుపాయాలు కల్పించాలని, వర్షాకాలంలో పాఠశాలలో అపరిశుభ్రంగా ఉండడం వల్ల దోమలు, ఈగలు, పాములతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయని వాటి శుభ్రత కోసం చర్యలు తీసుకోవాలని.. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని వీటిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో ప్రైవేట్ కార్పొరేట్ శక్తులు విద్యను వ్యాపారం చేస్తూ లాభార్జన ధ్యేయంగా జిల్లా కేంద్రంలో విరజిల్లుతున్నాయని,వీటిని ప్రభుత్వం నియంత్రించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి మంత్రిని కేటాయించాలని , వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు, ధర్మసాగర్ మండల కార్యదర్శి, శ్రీపతి వినయ్, మండల నాయకులు వై రితీష్, ఎం ఈశ్వర్, సిహెచ్ సాత్విక్, ఏ సంతోష్ నంద, కే. అభినయ్. డి. విశాల్, ఎండి. మహేష్, కే అజయ్, జి సాహిత్. టి అరవింద్, ఎస్ సాయి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం







**వర్ధన్నపేట/జులై4(జర్నలిస్ట్ వార్త):** స్థానిక ఎన్నికలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం మని వర్ధన్నపేట ఎన్నికలు ఇంచార్జ్ చింతల యాదగిరి,మండల పార్టీ అధ్యక్షులు తూల్ల. కుమారస్వామి అన్నారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని,ఇల్లంద ఎంపిటిసిల పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎన్నికలు ఇంచార్జ్ చింతల యాదగిరి,మండల పార్టీ అధ్యక్షులు తూల్ల. కుమారస్వామి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు రెండు సంవత్సరాలైనా ఎలాంటి అభివృద్ధి చేయలేదని గ్రామాల్లో బి ఆర్ ఎస్,కేసీఆర్ గారు చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందని ఈ సందర్భంగా అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడు,పరిపాలన చేతగాక ప్రతిపక్షల పై చౌకబార్ మాటలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పరువు తీస్తున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జ్ చింతల యాదగిరి,మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి,మాజీ ఎంపీపీ అన్నమనేని.అప్పారావు,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ.గోపాల్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి,మాజీ దేవస్థానం చైర్మన్ ఎరుగొండ వేణుగోపాల్ రావు, ఇన్చార్యులు సిల్వర్.కుమారస్వామి,ఎండీ.రహీం,కంజర్ల.మహేష్,పెంచాల.కుమారస్వామి,దుగ్యాల.మాధవరావు,కొండేటి.శ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి.ఏళ్ల స్వామి,మాజీ సర్పంచ్ సుంకరి.సాంబయ్య,మాజీ ఎంపీటీసీ గొడిశాల.శ్రీను,మాజీ మార్కెట్ డైరెక్టరు. బొచ్చు జ్యోతి యాదగిరి,అబర్ల.సాయిలు,ఉపసర్పంచ్ సట్ల.కుమార్,వార్డ్ సభ్యులు పిట్టల.రాజు, పెద్దగోని.కవిరాజు,జోగుల.కుమారస్వామి,మల్లెపాక.రాజు,శ్రీపాద.నాగరాజు, సీనియర్ కార్యకర్తలు బేతి. సాంబయ్,నంపెల్లి.కుమార్,నాంపల్లి ఎల్లయ్య,, యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఈద్గాను వివాదాస్పద నిర్మాణంగా గుర్తించలేం

### శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై హైకోర్టు కీలక నిర్ణయం

**ప్రయాగ్‌రాజజూలై4 (జర్నలిస్ట్ వార్త):** మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై అలహాబాద్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఆ జన్మభూమిలో షాహి ఈద్గా మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు కొట్టివేసింది. ఈ మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ హిందువాదులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం ఈ పిటిషన్‌ను కొట్టేసింది. పూర్తి విచారణకు ముందు మసీదును వివాదాస్పద నిర్మాణంగా ప్రకటించడం తుది తీర్పుపై ప్రభావం చూపిస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే ఈ మసీదు వివాదాస్పద నిర్మాణమంటూ మహేందర్ ప్రతాప్ సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ముస్లింలు రాత పూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో ముస్లిం పక్షానికి భారీ ఊరట లభించినట్లయింది. ప్రస్తుతం ఈ కేసును సింగిల్ జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం విచారిస్తుంది. ఈ కేసులో హిందువుల వైపు నుంచి ప్రస్తుతం 18 పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.

## హిమాచల్‌లో వరదబీభత్సం

### భారీ వర్షాలకు 63మంది మృతి..పలవురు గల్లంతు



**సిమ్లా,జూలై4 (జర్నలిస్ట్ వార్త):** హిమాచల్‌ప్రదేశ్‌పై జలఖడ్గం విరుచుకుపడింది. గత కొద్ది రోజులుగా ప్రకృతి ప్రకోపం చల్లారడం లేదు. ఓ వైపు కుండపోత వర్షాలు.. ఇంకోవైపు కొండచరియలు విరిగిపడడంతో భారీగా ప్రాణ, ఆస్తి జరిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు భయాందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక డజన్ల కొద్దీ గల్లంతయ్యారు. వారి వివరాలు తెలియడం లేదు. గత కొద్ది రోజులుగా హిమాచల్‌ప్రదేశ్‌లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు కారణంగా మేఘాలు రాష్ట్రాన్ని కమ్ముకున్నాయి. అంతేకాకుండా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఇంకోవైపు భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. పదుల కొద్దీ గల్లంతయ్యారు. మరోవైపు అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. ఇక జూలై 7 వరకు అన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రూ.400 కోట్ల విలువైన ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం తెలిపింది. మండి జిల్లాలో సహాయ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రుతుపవనాలు జూన్ 20న హిమాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసం సృష్టించాయి. తాజా సమాచారం ప్రకారం మండి జిల్లాలో 40 మంది మరణించగా, కాంగ్రాలో 13 మంది, చంబాలో ఆరుగురు, సిమ్లాలో ఐదుగురు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. 14 వంతెనలు కొట్టుకుపోయాయి. 300 పశువులు చనిపోయాయి. ఇక విద్యుత్ సబ్‌స్టేషన్లు దెబ్బతినడంతో వేలాది మంది ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. నీరు, ఆహారం కొరత కూడా ఏర్పడింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పల్లె డాక్టర్ సురేష్ కుమార్





**వర్ధన్నపేట/జులై4(జర్నలిస్ట్ వార్త):** సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్లె దవాఖాన వైద్యులు సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఇల్లంద గ్రామం లోని కాకతీయ పాఠశాల లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 2 ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరం లో సుమారు 360 మంది విద్యార్థులు వైద్య పరీక్షలు నిర్వహించారు.. వైద్యులు సురేష్ కుమార్ మాట్లాడుతూ 5 ఏళ్ల లోపు పిల్లల్లో విరేచనాలు నివారించడానికి గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ముందస్తుగా అవసరమైన ఓఆర్ఎస్ ద్రావణం అందించనున్నట్లు తెలిపారు. చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత శుభ్రతపై గ్రామాల్లో సిబ్బంది అవగాహన కల్పించి అవసరం ఉన్న వాళ్లకు మందులు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయులు బిట్ల సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోడిశాల శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, వైద్య ఆరోగ్య సూపర్వైజర్ రాజు,ఎ ఎన్ ఎం సరోజ, అపరంజి, ఆశా కార్యకర్తలు, శోభ, కోమల పాల్గొన్నారు.